# బతుకమ్మ

19 నవంబర్ 2023

index

## లోపలి కమ్మల్లో..

### కవర్ స్టోరీ




| | |
|---|---|
| దటీజ్.. కేసీఆర్! | 8 |
| ఫిట్‌నెస్.. విశ్వ గురు! | 5 |
| నయా మాల్.. | 7 |
| కథ.. | 16 |
| జాయ సేనాపతి.. | 22 |

తారా తోరణం 13




# గ్రామీణులు విజ్ఞులు

సందర్భం



స్వాతంత్ర్యం వచ్చాక భారతదేశంలో వయోజన ఓటింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. అప్పట్లో మనదేశంలో నిరక్షరాస్యత ప్రధాన సమస్య. పైగా ఎక్కువమంది గ్రామాల్లోనే నివసించేవారు. దీంతో ఈ విషయంలో ప్రజలు ఎలా స్పందిస్తారనే దానిపై అనేక సందేహాలు ఉండేవి. అవన్నీ తప్పని భారతదేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ రాజ్యాంగ సభ అధ్యక్షుడి హోదాలోముగింపు సమావేశంలో ఇలా పేర్కొన్నారు..

'వయోజన ఓటుహక్కు ప్రవేశపెట్టడంలో ఉన్న విజ్ఞత మీద కొంతమంది సందేహం వ్యక్తం చేశారు. నేను మాత్రం దీన్ని ఒక  ప్రయోగంలా చూస్తున్నాను. ప్రయోగ ఫలితాన్ని ఈ రోజు అంచనా వేయడం ఎవరివల్లా కాదు. అయినా, నేనేం దిగులు చెందడం లేదు. నేనూ పల్లెటూరు వాణ్నే. చాలా రోజులు నగరాల్లో జీవించినా, నా మూలాలు పల్లెటూరివే. అందువల్ల, ఇంతపెద్ద ఎన్నికల క్రతువులో అధిక భాగాన్ని ప్రతిబింబించే గ్రామీణుల గురించి నాకు బాగా తెలుసు. మన ప్రజలు తెలివితేటలు, వ్యవహార జ్ఞానాన్ని కలిగినవారు. నేటి నాగరికులు మెచ్చకపోవచ్చు కానీ, గ్రామీణులు ఒక స్థిరమైన సంప్రదాయాన్ని కలిగి ఉన్నారు. అక్షరాస్యులు కాకపోతేనేం, వారికి పరిస్థితులను వివరిస్తే... తమ ప్రయోజనాల కోసం, దేశ విశాల ప్రయోజనాల కోసం నడుంబిగిస్తారనే విషయంలో ఏ మాత్రం అనుమానం లేదు. నిజానికి, తమ పనిలో భాగంగా యంత్రంలో భాగమైపోయి... అస్థిత్వాన్ని కోల్పోయిన కార్ఖానా కార్మికుల కంటే, గ్రామీణులే చాలా తెలివైన వారు. పల్లె జనానికి వాస్తవ పరిస్థితులు వివరిస్తే కనుక, ఎన్నికల విధానాన్ని అర్థం చేసుకోవడమే కాదు.. విజ్ఞతతో ఓటు వేయగలరనని నా ప్రగాఢ విశ్వాసం. భవిష్యత్తులో వారు నిర్వహించే పాత్ర మీద నాకు ఏ విధమైన అపనమ్మకాలూ లేవు. ఎన్నున్నా.. వీరిని అర్థంలేని నినాదాలతో, ఆచరణ యోగ్యం కాని పథకాలతో ప్రభావితం చేసే నాయకుల విషయంలో మాత్రం నేను ఇంతే కచ్చితమైన హామీ ఇవ్వలేను. అయితే, గ్రామీణుల దృఢమైన వ్యవహార జ్ఞానం వారికి సరైన దృక్పథాన్ని ప్రసాదించగలదనే అనుకుంటున్నా. భవిష్యత్తులోనూ నేల విడిచి సాము చేయని, వాస్తవ పరిస్థితులను అవగతం చేసుకునే చట్టసభలు ఏర్పడాలని ఆశిద్దాం.

> **గ్రామీణులకు వాస్తవ పరిస్థితులను వివరిస్తే కనుక.. ఎన్నికల విధానాన్ని అర్థం చేసుకోవడమే కాదు, తెలివిగా ఓటు వేయగలరు. భవిష్యత్తులో వారు నిర్వహించే పాత్ర మీద నాకు ఎలాంటి అపనమ్మకమూ లేదు.**

**(రాజ్యాంగసభ ముగింపు సమావేశంలో బాబూ రాజేంద్రప్రసాద్ ఉపన్యాసానికి స్వేచ్ఛానువాదం)**

ఈ సంచికపై మీ అభిప్రాయాలను మాకు తెలియజేయండి.


**పోస్టు ద్వారా**

**బతుకమ్మ, నమస్తే తెలంగాణ, 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.**

**ఈ-మెయిల్ :** sunmag@ntnews.com